నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శనివారం 07, అక్టోబర్ 2023 పేజీలు: 04



# వరంగల్ తూర్పులో నిలిచేది గెలిచేది నన్నపునేని నరేందర్

## నరేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించండి

- వరంగల్ తూర్పు ప్రజల ఆశీర్వాదంతో నరేందర్ మరోమారు ఎమ్మెల్యేగా గెలుపొందుతారు..
- వరంగల్ తూర్పు సంక్షేమ సభలో మంత్రి కేటీఆర్

వరంగల్, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 06:

ఒక్కరోజు 15072 మందికి సంక్షేమ పథకాలు అందించడం చాలా గొప్ప విషయం ఇంత గొప్పగా లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే నరేందర్ కు అభినందనలు. కేసీఆర్ బీఆర్ఎస్ అంటే సంక్షేమ... ప్రతిపక్షాలు అంటే సంక్షోభం అని మంత్రి కేటీఆర్ అభిప్రాయపడ్డారు.



- దేశంలో 4016 పెన్షన్ ఇస్తున్న ఏకైక నాయకుడు కేసీఆర్..
- 4078 మంది వికలాంగులకు నేడు పెన్షన్ అందించడం జరుగుతుంది. మిగతా 2లో..





# మంత్రి కేటీఆర్ పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి పోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ అక్టోబర్ 6:

అచ్చంపేట పట్టణానికి రేపు 8న. ఆది వారం విచ్చేస్తున్న తెలంగాణ రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పర్యటన ఏర్పాట్లను రంగం సిద్ధం చేస్తున్నారు. శుక్రవారం పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం సమీపం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజుతో స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి సభాస్థలి ప్రాంతం పరిశీలించడం మిగతా 2లో..

# మంత్రి కేటీఆర్ బహిరంగ సభను జయప్రదం చేద్దాం

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి

2






# విద్యార్థులకు వరం సీఎం అల్పాహారం

- ఎంపీపీ, జెడ్పీటీసీలు అంజయ్య, శ్రీనివాస్

తొర్రూర్, నేటి ఫోకస్ న్యూస్-అక్టోబర్ 06

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సీఎం కేసీఆర్ అల్పాహార పథకానికి శ్రీకారం చుట్టారని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ లు అన్నారు. శుక్రవారం మండలంలోని మాటేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అల్పాహార పథకాన్ని ఎంపీపీ, జెడ్పీటీసీలు ప్రారంభించారు. పాఠశాల హెచ్ఎం కొండేటి ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన మిగతా 2లో..




## వరంగల్ తూర్పులో నిలిచేది గెలిచేది

# నన్నపునేని నరేందర్

(మొదటి పేజీ తరువాయి..)

- విప్లవాత్మక పథకాలు పెట్టాలి అంటే దమ్ము ఉండాలి
- కేసీఆర్ నాయకత్వంలో గొప్ప పథకాలు అమలు అవుతున్నాయి
- 76 ఏండ్లలో దళిత బంధు,రైతు బంధు,ఇతర పథకాలు ఇవ్వాలి అనే ఆలోచన గతపాలకులు ఎందుకు రాలేదు
- నేడు ఏకకాలంలో 11వందల దళిత బంధు అందిస్తున్నారు
- దళిత బంధు తీసుకుంటున్న అందరికి శుభాకాంక్షలు
- నరేందర్ పట్టుబట్టి 2,200 డబల్ బెడ్ రూమ్ నిర్మించాడు.
- నరేందర్ మీ స్వంతింటి కల నిజం చేస్తున్న సందర్భంగా శుభాకాంక్షలు
- మైనారిటీ బంధు,బిసి బంధు,పంట నష్టం ఇలా 930మందికి నేడు సాయం అందబోతుంది అన్నివర్గాలను ఆదుకుంటున్నారు సీఎం కేసీఆర్
- పేదింటి అడబిడ్డలు మేనామామల షాదీముబారక్ కళ్యాణాలక్ష్మి అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు తూర్పు నియోజకవర్గంలో 737 కళ్యాణాలక్ష్మి, 44షాదీముబారక్ అందిస్తున్నారు
- ఇప్పటి వరకు13న్నర లక్షల మంది పెళ్లి సాయం అందించడం జరిగింపై
- ఇళ్ళు కట్టి చూసి పెళ్లి చేసి చూడు అంటారు
- డబ్బులు లేక ఇల్లు కట్టుకోలేని 3000వేల మంది పేదలకు నేడు నియోజకవర్గంలో గృహలక్ష్మీ అందించడం జరుగుతుంది
- నేడు నియోజకవర్గంలో 3వేల మందికి జీవో 58,59 ద్వారా పట్టాలు అందిస్తున్నాం
- 15072
- కేసీఆర్ అంటేనే సంక్షేమం
- పులిని చూసి నక్క వాటా పెట్టుకున్నట్టు కేసీఆర్ ని చూసి కొందరు భయపడుతున్నారు
- 6 దశాబ్దాలు పాలించిన నాయకులు కరెంట్ ఎందుకు ఇవ్వలేదు,సంక్షేమ పథకాలు ఎందుకు ప్రవేశ పెట్టలేదు,త్రాగునీరు,సాగునీరు ఎందుకు ఇవ్వలేదు
- ఎన్నికలు రాగానే ఆగం కావద్దు



- నేను రాను బిడ్డో సర్కారు దవాఖానాకు అన్న రోజుల నుండి నేను పోతా అనే చందంగా మారింది పరిస్థితి
- నేడు నియోజకర్గంలో దేశంలోనే అతిపెద్ద 24 అంతస్తులు హాస్పిటల్ నిర్మిస్తున్నాం
- కొందరు ఒక్క చాన్స్ అని మాట్లాడుతున్నారు 11సార్లు ఇచ్చారు అయిన ఎం చేశారు
- 73వేల కోట్లు రైతు బంధు అందించిన గొప్ప నాయకులు కేసీఆర్
- తెలంగాణ రాకముందు ఎట్లా ఉంది ఇప్పుడు ఎట్లా ఉంది అనేది మీ కళ్ళముందు ఉంది
- తెలంగాణ రాకముందు పెన్షన్ ఎంత ఇప్పుడు ఎంత
- 10రేట్లు పెన్షన్ పెంచిన నాయకుడు కేసీఆర్
- గతపాలకులు రైతులకు 6గంటల కరెంట్ అన్నారు కనీసం 3 గంటలు కూడా ఇవ్వలేదు
- వచ్చేది కేసీఆర్
- ప్రభుత్వ సహకారంతో నరేందర్ 18 సంఘాలకు నేడు స్థలం అందిస్తున్నారు
- ఓట్ల కోసం గంగిరెద్దులా నేడు మన ముందుకు వస్తారు
- అట్లాంటి వాళ్ళను తిరస్కరించండి
- ఎల్లవేళలా మీతో ఉన్న నరేందర్ ను ఆశీర్వదించండి
- కరోనా టైం లో ప్రజలకు ఎంతో సేవ చేసాడు
- కింది స్థాయి నుండి వచ్చిన నరేందర్ ను గొప్పగా ఆశీర్వదించండి..
- కార్పొరేటర్,మేయర్ అయ్యి ఎమ్మెల్యే అయ్యిండు మళ్ళీ ఎమ్మెల్యేగా ఆశీర్వదించండి..
- ఒక నిరుపేదను ఇంత గొప్ప అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు పాదాభివందనం.
- ఎన్ని అవమానాలు ఎంత కష్టం వచ్చినా నియోజకవర్గాన్ని అగ్రభాగాన నిలబెట్ట
- తూర్పు ప్రజలకు సేవ చేయడం నా అదృష్టం
- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్
- నియోజకవర్గంలో రోడ్స్,డ్రైనేజీలు ఇలా అన్ని ప్రాంతాలను గొప్పగా మార్చాము
- వరద ముంపుకు గురైయ్యే ప్రాంతాలలో అండర్ గ్రౌండ్ డక్ట్ నిర్మాణం చేసాము
- తూర్పు ప్రజలకు సేవ చేయడం నా అదృష్టం భావిస్తున్నారు నాకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి పాదాభివందనం అవకాశం
- నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరినీ కాపడుకుంటా
- -నన్ను నమ్మిన 90శాతం నిరుపేద ప్రజలను
- తల దించుకుని విదంగా చేయను
- వారందరీ గౌరవాన్ని పెంచే విదంగా పని చేస్తాను
- పొలిటికల్ లెజెండ్ రాజకీయాల్లో తండ్రికి తగ్గ తనయుడు రామన్న ఆశీర్వాదంతో గొప్పగా అభివృద్ధి చేస్తున్నాం
- నియోజకవర్గంలో ఉపాది అవకాశానికి కంపెనీలు నెలకొల్పాలి
- నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి కృషి చేస్తున్నా
- నియోజకవర్గంలో షాదీఖానతో పాటు అన్ని వర్గాలకు గొప్పగా భవనాలు నిర్మిస్తున్నాం
- తెలంగాణ తెచ్చుకున్న తరవాత నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేస్తున్నాం
- ఎన్ని అవమానాలు ఎంత కష్టం వచ్చినా నియోజకవర్గాన్ని అగ్రభాగాన నిలబెట్టిన
- నేడు ఏకకాలంలో 15వేల మందికి లబ్ది చేకూరుతుంది
- ఒక నీరు పేద బిడ్డకు అవకాశం కల్పిస్తే నిరుపేదలకు తోడ్పాటును అందించి వారికి బాసటగా నిలిస్తున్న
- నియోజకవర్గానికి ఏది అడిగితే అది ఇచ్చి అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉన్న మంత్రి కేటీఆర్ గారికి కృతజ్ఞతలు
- నా వ్యక్తిగత స్వార్ధం కోసం ఏనాడు అడగను నియోజకవర్గ ప్రజలకోసం పాటుపడతా.. నన్ను ఆశీర్వదించండి.



## మంత్రి కేటీఆర్ పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన

# విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల

(మొదటి పేజీ తరువాయి..)



జరిగింది. సభ స్టలి ప్రాంగణం శరవేగంగా పనులు చేపడుతున్నారు. అదేవిధంగా ఇట్టి కార్యక్రమానికి ఆయా మండలాల ముఖ్య శ్రేణులు ప్రజలను అధిక సంఖ్యలో తరలించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్, జిల్లా నాయకులు పోకల మనోహర్ లతోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్ బహిరంగ సభను

# జయప్రదం చేద్దాం

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ అక్టోబర్ 6:** రేపు ఎనిమిదో తేదీన అచ్చంపేట పట్టణంలో మంత్రి కేటీఆర్ బహిరంగ సభ ను జయప్రదం చేయాలని అమ్రాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో రవీందర్ రెడ్డి మాట్లాడుతూ..... ఎనిమిదో తేదీన ఆదివారం అచ్చంపేటలో భారీ బహిరంగ సభ ఉంటుందని ఇట్టి సభకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, మండల ప్రజలు, రైతులు అధిక సంఖ్యలో రావాలని ఆయన పిలుపునిచ్చారు. మంత్రి కేటీఆర్ చెన్నకేశవ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు భూమి పూజ కార్యక్రమంతో పాటు అచ్చంపేట పట్టణంలో పలు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాల కార్యక్రమాలు ఉంటుందన్నారు. ఇట్టి కార్యక్రమానికి అమ్రాబాద్ మండలం అన్ని గ్రామాల నుండి ప్రజలు వేలాదిగా తరలిరావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పెర్మల చెన్నకేశవులు, ఎర్ర నాసర్, మల్లేష్ లతోపాటు మరి కొంతమంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు వరం సీఎం అల్పాహారం

(మొదటి పేజీ తరువాయి..)

సమావేశంలో ఎంపీపీ,జెడ్పీటీసీలు మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో చిన్నారుల ఆకలి తీరుస్తుండగా, ఇక నుంచి ఉదయం వేళలో అల్పాహారం అందించేందుకు నిర్ణయం తీసుకుందని తెలిపారు.పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ఈ పథకానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు.వారం రోజుల పాటు రోజుకోక అల్పాహారం విద్యార్థులకు అందుతుందని తెలిపారు.విద్యార్థులకు చక్కటి బోధనతో పాటు పోషకాహారం అందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందన్నారు.తద్వారా నిరుపేద కుంటుంబాలకు చెందిన విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు వారికి చదువు పట్ల ఏకాగ్రతను పెంచడంలో ఈ పథకం ఎంతగానో దోహదపడనుందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇట్టె శ్యామ్ సుందర్ రెడ్డి, సర్పంచ్ వల్లపు శోభ యాకయ్య, సిడిపిఓ హైమావతి సూపర్వైజర్ జలగం సునీత, ఉప సర్పంచ్ పినాకపాణి, పిఎసిఎస్ డైరెక్టర్ జనార్ధన్ రాజు, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు లేగల వెంకట్ రెడ్డి, గ్రామ కార్యదర్శి నాగేష్,వార్డు సభ్యులు మహంకాళి అశోక్, ఉప్పలయ్య,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్.. హెూటల్ దగ్ధం

- రూ.1.20 లక్షల ఆస్తి నష్టం
- మంటలను ఆర్పిన ఫైర్ సిబ్బంది

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి నేటి ఫోకస్‌న్యూస్ చారకొండ వెంకటేష్ అక్టోబర్ 6:**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మండనూరు గ్రామంలోని ఫారెస్ట్ చెక్ పోస్ట్ సమీపం లో శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో షార్ట్ సర్క్యూట్ తో మౌలానా హెూటల్లో ఒక్కసారి మంటలు చెలరేగడంతో చుట్టుపక్కల వాళ్ళు గ్రహించి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. తక్షణమే గ్రామస్తుల సహకారంతో ఫైర్ స్టేషన్ కు ఫోన్ చేయడం జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని హెూటల్లో ఎగిసిపడుతున్న మంటలను ఆర్పి వేయడం జరిగింది. అంతలోనే సుమారు రూ. 1 లక్ష పైచిలుకు ఆస్తి నష్టం సంభవించినట్లు చుట్టుపక్కల హెూటల్ వాళ్ళు తెలిపారు. బాధితుడు మౌలానా కుటుంబ సభ్యులు కుమారుడు ఆరోగ్య సమస్యపై హైదరాబాద్లో వైద్యం తీసుకుంటున్నాడు. మౌలాన గత సంవత్సరం క్రితం మృతి చెందాతో ఆ కుటుంబం వీధుల పడింది. హెూటల్ లో మంటలు చెలరేగి ఆస్తి నష్టం అయినా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.











## మతిస్థిమితంతో గొంతు కోసుకున్న చెంచు యువకుడు

- ప్రాణాలు కాపాడిన ఆర్డీటీ అంబులెన్స్ డ్రైవర్

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ అక్టోబర్ 6:**



మతిస్థిమితం కోల్పోయి ఓ చెంచు యువకుడు తన గొంతును బ్లేడుతో కోసేసుకున్న సంఘటన నల్లమల్ల అటవీ ప్రాంతంలో ఉన్న మేడిమలకలలో చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల పరిధిలోని మేడిమల్కల చెంచుపెంటలో జరిగిన సంఘటన, నల్లమల్ల లోతట్టు ప్రాంతంలో ఉన్న మేడి మలకల చెంచుపేటలో చిగుర్ల అంజి 16 అనే యువకుడు మతిస్థిమితం కోల్పోవడం పట్ల గొంతుపై బ్లేడుతో కంఠం పూర్తిగా తెగేలా కోసుకోవడం జరిగిందని కుటుంబ సభ్యులు రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ కు సమాచారం అందించడం జరిగింది. విషయం తెలుసుకున్న అంబులెన్స్ డ్రైవర్ మంతటి వెంకట్ రమణ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని అక్కడి నుండి అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఓ నిండు ప్రాణంతో కొట్టుమిట్టులాడుతున్న యువకుడ్ని కాపాడడం జరిగింది. అంజి చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాలాడుతున్న సందర్భంలో అంబులెన్స్ డ్రైవరు చాకచక్యంగా అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయించాడు. అంజి ప్రాణాప్రాయం నుండి బయటపడడంతో కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.



## దేవుల తండాలో కాంగ్రెస్ జెండావిష్కరణ

- డిసీసీ అద్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డా.వంశీకృష్ణకు ఘన స్వాగతం పలికిన నాయకులు, అభిమానులు కార్యకర్తలు
- కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**ఉమ్మడి మహబూబ్ నగర్ ప్రతినిధి నేటి (ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్, అక్టోబర్ 6:**

వచ్చే ఎన్నికల్లో మన ప్రాంత స్థానిక నాయకుడు కాంగ్రెస్ పార్టీ డాక్టర్ వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. అచ్చంపేట నియోజక వర్గంలో దేవుల తండ గ్రామ పంచాయితీలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. అదే విధంగా బి అర్ యస్ పార్టీ నాయకులు దాదాపు 50 కి పైగా కాంగ్రెస్ తీరుతాం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల సమావేశం

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ అక్టోబర్ 6:**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల సమావేశం హైదరాబాదులోని ఘట్కేసర్ లో నిర్వహించడం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపి నడ్డ హాజరయ్యారు. సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సతీష్ మాదిగ, మంగ్యా నాయక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మండి కారి బాలాజీ, అసెంబ్లీ కన్వీనర్ మొక్తాల రేనయ్యలు హాజరయ్యారు. తెలంగాణకు రూ. 9 లక్షల కోట్ల వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీకి నేరుగా నిధులు రిలీజ్ చేస్తున్నామని, గ్రామాల అభివృద్ధిలో కేంద్రం ప్రభుత్వ పథకాల ద్వారానే జరగుతుందని తెలిపారు. కుటుంబ పాలనలో తెలంగాణ అప్పుల రాష్ట్రాల్లో ఒకటిగా చేరిందన్నారు. ప్రాజెక్టుల పేరు మీద కల్వకుంట్ల కుటుంబం లక్షల కోట్ల రూపాయలను దోచుకున్నదని విమర్శించారు. పోరాడి సాధించిన తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం చేతిలో బంధీ అయిందన్నారు. కల్వకుంట్ల కుటుంబ పార్టీ నుంచి ప్రజా తెలంగాణ నిర్మించే శక్తి బీజేపీకి మాత్రమే ఉందని పార్లమెంట్ ఎన్నికల నుంచి వస్తున్న ఫలితాలే ఇందుకు నిదర్శనం అన్నారు. ఆరు గ్యారెంటీలు అంటూ కర్ణాటకలో చేతులు ఎతేసిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఆ బద్దాలు చెప్పే అధికారంలోకి వచ్చేందుకు వెంపర్లాడుతుందనీ కాంగ్రెస్స్ నూ దేశం అంతా తిరస్కరించిన పార్టీ అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఏర్పడేది ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో డబల్ ఇంజన్ సర్కారు మత్రమే అని బిజేపీ గెలుపు కు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

## బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి హాజరైన కేఎస్ఆర్

**నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్06 పాలకుర్తి ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్రంలో ఘట్కేసర్ కళాశాలలో ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో బూత్ స్థాయిలో బిజెపి పార్టీని ఎలా బలోపేతం చేయాలి అని,రానున్న ఎలక్షన్లలో ముందుకు ఎలా పోవాలి అని, ఏ విధంగా పనిచేయాలి అనే విషయం పై బీ ఆర్ ఎస్ పార్టీ పైన పోరాటం ఎలా చేయాలి అలాగే పార్టీ విషయాలపై సమావేశంలో చర్చించడం జరిగింది అని ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు అని జనగామ జిల్లా బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.



# పాలకుర్తిలో జనసేనను ఆశీర్వదించండి

## పాలకుర్తి నియోజకవర్గ ఇంఛార్జి వెల్తూరి నగేష్



**నేటి ఫోకస్ న్యూస్ అక్టోబరు06 తొర్రూరు ప్రతినిధి:**

జనసేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి వెల్తూరి నగేష్ నేడు తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఉన్న విశ్రాంతి భవనంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో మా పార్టీ అధినేత ఆదేశాల మేరకు పాలకుర్తి నియోజకవర్గం లో ఇన్చార్జిగా పనిచేస్తున్న నేను జనసేన పార్టీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నా అని పాలకుర్తిలో జనసేన పార్టీని మీరంతా ఆశీర్వదించండి అని ఆయన మాట్లాడాడు. రాబోయే ఎన్నికలలో జనసేన పార్టీ కచ్చితంగా పాలకుర్తి నియోజకవర్గంలో దొరల పాలన నుండి ప్రజల విముక్తి కోసం జనసేన పార్టీ నిరంతరం పోరాడుతుందని, జనసేన పార్టీ అధిక మెజార్టీతో గెలుస్తుంది అని మీరు గెలిపించాలి అని సమావేశంలో నాగేష్ అన్నాడు. రాబోయే రోజులలో పాలకుర్తి నియోజకవర్గంలో భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నాం దానిని పాలకుర్తి నియోజకవర్గం లోని ప్రజలంతా విజయవంతం చేయాలని, ఈ రెండు మూడు రోజులలో ప్రచార రథాన్ని ప్రారంభించనున్నమని మా అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మేము పనిచేస్తున్నామని ప్రజలలో మమేకమై ప్రజల యొక్క కష్టసుఖాలను తెలుసుకొని ప్రజలకు ప్రతిక్షణం అన్నగా ఉంటామని ప్రజల కష్టాన్ని మా కష్టంగా భావిస్తూ ప్రజల సంతోషాన్ని ఎల్లప్పుడూ ఉండేలా మేము ప్రజల మధ్యలో ఉంటామని ఈ ఒక్కసారి జనసేన పార్టీకి అవకాశం ఇవ్వండి, పాలకుర్తిలో అన్ని విధాల ప్రజలకు అన్ని వర్గాలకు అన్నదండలతో ఉంటూ ప్రజలందరికీ సమాన న్యాయాన్ని చేకూర్చుతూ ప్రజలను అనునిత్యం కాపాడుకుంటామని ప్రజలలో ఇప్పుడున్న దొరల రాజకీయాలను పెత్తనాలను వారి వల్ల అనుభవిస్తున్న బాధలను కష్టాలను తొలగించేందుకు జనసేన పార్టీ మీ ముందుకు బరిలో దిగుతుందని కచ్చితంగా జనసేన పార్టీని ఆశీర్వదించండి అని ఈ ఒక్కసారి అవకాశం జనసేన పార్టీకి ఇవ్వండి అని నాగేష్ అన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ వైస్ చైర్మన్ పదవి ఆర్యవైశ్యులకు ఇవ్వడం పట్ల హర్షం

- రాష్ట్ర రీజినల్ ఆర్యవైశ్యుల సంఘం చైర్మన్ జె.సత్యనారాయణ



**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ అక్టోబర్ 6:**

మిషన్ భగీరథ వైస్ చైర్మన్ పదవి నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలానికి చెందిన జడ్పీటిసి ఉప్పల వెంకటేష్ ఆర్యవైశ్య సంగం నాయకుడికి ఇవ్వడం పట్ల రాష్ట్ర రీజినల్ ఆర్యవైశ్య సంఘం చైర్మన్ జూలూరు సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఆర్యవైశ్యులను గుర్తించి భగీరథ పదవి వైస్ చైర్మన్ ఇవ్వడంపై సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు. అదేవిధంగా ఆర్యవైశ్యులకు మరికొంతమందినికి పదవులు పొందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.



# సోమారపు కుంట తండా కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక

**తొర్రూర్, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 06**

మండలంలోని సోమారపు కుంట తండా కాంగ్రెస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షులుగా బానోతు సాగర్, ప్రధాన కార్యదర్శిగా బానోతు కృష్ణ, కార్యదర్శిగా బానోతు వెంకన్న, ఉపాధ్యక్షులుగా బానోతు అనిల్, బానోతు దేవేందర్,కోశాధికారిగా ధరావత్ గణేష్ లు ఎన్నికయ్యారు.యూత్ కమిటీ అధ్యక్షులుగా బానోతు అనిల్,ప్రధాన కార్యదర్శిగా బానోతు కృష్ణ, కార్యదర్శిగా బానోతు తిరుపతి, ఉపాధ్యక్షులుగా బానోతు సునీల్, కోశాధికారిగా ధరావత్ యాకూబ్ లు ఎన్నికయ్యారు. మహిళా విభాగం అధ్యక్షురాలిగా బానోతు శారద, ప్రధాన కార్యదర్శిగా బానోతు కాంతమ్మ, కార్యదర్శిగా బానోత్ కోమాలి, ఉపాధ్యక్షురాలుగా బానోతు కాంతమ్మ, కోశాధికారిగా బానోతు దసిలిలు ఎన్నికయ్యారు.కిసాన్ సెల్ అధ్యక్షునిగా జాటోత్ రమేష్, ఉపాధ్యక్షులుగా భానోతు వీరన్నలు ఎంపికయ్యారు. ఈ ఎన్నిక కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోతు రవి నాయక్ ఆధ్వర్యంలో చేపట్టారు.రవి మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం నియంత పాలన సాగిస్తు మాయ మాటలతో కాలం వెళ్లదీస్తున్నారని తెలిపారు. దళితులకు మూడెకరాల భూమి,దళితబంధు, రుణమాఫీ,ఉచిత కరెంటు ఇస్తామని హామీ ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు రాష్ట్రంలో ఎక్కడా అమలు చేయకుం డా మాటలకే పరిమితమైందని ఎద్దేవా చే శారు. రే వంత్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ రాజ్యం తెచ్చేం దుకు పాదయాత్ర చేపట్టారు.రాష్ట్ర ప్రజలు పెద్ద ఎ త్తున ఆహ్వానిస్తున్నారు.వచ్చే ఎన్నికలలో రా ష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమన్నారు.అదేవిధంగా మక్తల్ నియోజకవర్గం లో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఏమీలేదని గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధిని సాకుగా చెప్పుకుంటూ ఓట్లు దండుకోవడం తప్పా చేసిందేమి లేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో కొండం ఉపేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మంగ్య నాయక్, ధరావత్ చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు ఎర్రబెల్లి దయాకర్‌రావు ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా పరామర్శ

**దేవరుప్పుల, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 06:**

మండలంలోని నీర్మాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఝాన్సీ రెడ్డి సంకల్పయాత్ర సభలో నిన్న రాత్రి కాంగ్రెస్ పార్టీ నాయకులకు,బిఆర్ఎస్ పార్టీ నాయకులకు జరిపిన ఘర్షణలో బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఇంటి మల్లారెడ్డి,ఉద్యమకారుడు మేడ చిరంజీవిలకు గాయాలు కాగా జిల్లా కేంద్రంలోని హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా ఈ రోజు హాస్పిటల్ కు వెళ్ళి పరామర్శించిన రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి,ఎర్రబెల్లి దయాకర్ రావు ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు. వారితో పాటు మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, జిల్లా నాయకులు పల్లా సుందర్ రామిరెడ్డి, మాజీ ఎంపిపి కొల్లూరి సోమన్న,నియోజకవర్గ అధికార ప్రతినిధి మేకపోతుల ఆంజనేయులు,వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ రామ్ సింగ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు, ఏఎంసి డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కూతాటి, నర్సింహులు,వంగ అర్జున్, మేకపోతుల నర్సింహులు,మేడ సోమ నర్సయ్య, పల్లెర్ల నవీన్,మేడ దయాకర్, రాపాక రోషాలు,తదితరులు.



# ఆడబిడ్డలకు కానుక బతుకమ్మ చీరలు

**తొర్రూర్, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 06**

బతుకమ్మ పండుగ సందర్భంగా సీఎం కేసీఆర్ ఆడబిడ్డలకు కానుకగా సారెలు అందిస్తున్నారని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ లు తెలిపారు. మండలంలోని మాటేడు, వెలికట్ట, బోజ్యా తండా తండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో బతుకమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణలో గొప్పగా జరుపుకునే పండు గ బతుకమ్మ అని,పేద, మధ్య తరగతి అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ ప్రతి ఆడపడుచుకు బతుకమ్మ సారెలను పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. పండుగకు కొత్త చీరలు అందడంతో మహిళలు మురిసిపోతున్నారని తెలిపారు.బతుకమ్మ పండుగను వైభవంగా జరుపుకొనేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం దసరా కానుకగా తెలంగాణ ఆడపడుచులకు రాష్ట్రంలో 1.5కోట్ల చీరలను ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి,సర్పంచ్ లు వల్లపు శోభ యాకయ్య,పోసాని పుష్పలీల,మాలోత్ కాలు నాయక్,వెలికట్ట ఎంపీటీసీ బత్తుల మల్లమ్మ, పిఏసిఎస్ డైరెక్టర్ జనార్దన్ రాజు, ఉపసర్పంచ్ లు దీకొండ యాకన్న, పినాకపాణి,గ్రామ కార్యదర్శులు నాగే ష్, ప్రభు, వార్డు సభ్యులు మహంకాళి అశోక్, ఉప్పలయ్య, మాలోత్ యాకన్న,స్థానికులు పోసాని రాములు, బత్తుల యాకయ్య, కొమ్ము రాములు, కొమురయ్య, బందు శీను, వెంకట్ రెడ్డి, మాలోత్ కోటి రామ్,యాకయ్య, వినయ్, శేఖర్, రాజు, పద్మ, రజిత, మంగ్లీ, రమేష్, సుమన్ పాల్గొన్నారు.



# స్వీప్ కార్యక్రమాలతో సత్ఫలితాలు: కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్,నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 06:** యువ ఓటరు నమోదుకు చేపట్టిన స్వీప్ కార్యక్రమాలు సత్ఫలితాలను ఇచ్చాయని, యువతలో చైతన్యం పెరిగి అత్యధికంగా ఓటు నమోదు చేయించుకున్నట్లు జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. ఐ.డి.ఓ.సి.లోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఓటర్ల చైతన్యానికి చేపట్టిన స్వీప్ కార్యక్రమాలను డాక్యుమెంటరీగా రూపొందించిన వీడియోను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...18 సంవత్సరంలు నిండిన యువతను లక్ష్యంగా చేసుకొని కళాశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, వసతి గృహాలలో సమావేశాలు ఏర్పాటు చేయడమే గాక సమావేశాలు నిర్వహించి ఓటు హక్కు విశిష్టత తెలియజేయడం తో యువతి యువకులు ఓటు నమోదుకు ఆసక్తి చూపడంతో 4,889గా నమోదైన ఓటరు జాబితా నివేదిక లో 15,803 కు పెరిగిందన్నారు.అదే విధంగా జెండర్ రేషియో కూడ 1000 పురుషులకు 500 మహిళలు ఉండగా 600 పైగా పెరిగిందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, స్వీప్ నోడల్ అధికారి, డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు, తహసీల్దార్ లు, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.